మండలంలోని అమ్మాపురం గ్రామశివారు గంట్లకుంట తండా, మడిపెల్లి శివారు సోమారపుకుంటతండా, చెర్లతండా కలిపి సోమారపుకుంట తండాజీపీగా, చింతలపల్లి శివారు కొమ్మనపల్లితండా, హచ్చు తండాను, తొర్రూరు శివారు దుబ్బతండా పరిధిలో ఎర్రసోమ్లా తండా, లచ్చుతండా, దస్రుతండా, హరిపిరాల శివారు పరిధిలో అమర్‌సింగ్‌ తండా, కర్ర బీక్యా తండా, భీముని తండా, మంగళిసాయిలు తండా, వెలికట్ట గ్రామశివారు పరిధిలో టీక్యా తండా, కేశ్యతండా, జగ్నాతండా, చిన్నమంగ్యా తండా, పెద్దమంగ్యా తండా, వెలికట్టశివారు పరిధిలో బోజ్యాతండా, సీతార్యతండా, దేశ్య తండా, ఈదులకుంట తండా, చిన్నవంగర గ్రామశివారు ఎల్‌బీ తండా కిష్టుతండా మొత్తంగా తొమ్మిది గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం ఆమోదించిన వెంటనే తండాలు జీపీలుగా మారనున్నాయి.



గ్రామపంచాయతీగా మారనున్న దుబ్బతండా

అభివృద్ధి వేగవంతం కానుంది

మాలోతు కాలునాయక్‌, బోజ్యా తండా



గ్రామాలకు దూరంగా తండాలు ఉండడంతో రవాణా, విద్య, వైద్యానికి నోచుకోవడం లేదు. తండాలు గ్రామపంచాయతీలు కావడం వల్ల ప్రత్యేక నిధులు రావడంతో తండాల అభివృద్ధి వేగవంతం అవుతుంది.

సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

డివిజన్‌వ్యాప్తంగా ఘనంగా పాపన్న 367వ జయంతి

తొర్రూరు: సర్దార్‌ సర్వాయి పాపన్న 367వ జయంతిని శుక్రవారం పట్టణ కేంద్రంలో గౌడ అఫిషియల్స్‌ అండ్‌ ప్రొఫెషనల్స్‌ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గోపా ఆధ్వర్యంలో రూపొందించిన ఆయన పోరాట జీవిత చరిత్ర మిని పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్‌ మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా బహుజనులందరిని ఏకం చేసి భువనగిరి, గోల్కొండ కోటలను స్వాధీనం చేసుకున్న చరిత్ర పాపన్నదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్స్‌ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు సర్పంచ్‌ ధరావత్‌ రాజేష్‌నాయక్‌, ఎంపీపీ కర్నెసోమయ్య, పొనుగోటి సోమేశ్వర్‌రావు, పసుమర్తి సీతారాములు, నిమ్మల వెంకన్నగౌడ్‌, పెరుమాండ్ల రమేష్‌, రాయిపెల్లి యాకయ్య, అనపురం వెంకన్న, నరేందర్‌, చీకటి శ్రీనివాస్‌, ముత్తిలింగం, తాళ్లపల్లి రమేష్‌, మొగుళ్ల రవీంద్రనాథ్‌, దూలం శ్రీనివాస్‌, రావుల యాదగిరి, గునిగంటి శ్రీనివాస్‌, రమేష్‌, శ్రీనివాస్‌, శీలంలింగన్న, వెంకన్న, చిత్తలూరి సతీష్‌, సదానందం, అశోక్‌, సోమనర్సయ్య, దేవేందర్‌, రాజ్‌కుమార్‌ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్‌ సర్వాయి పాపన్న 367వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు శంకర్‌గౌడ్‌ మాట్లాడుతూ పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కొమ్ములవంచలో ఉపసర్పంచ్‌ డొనికిని రామన్న ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఆయాకార్యక్రమాలలో గండు రాజుగౌడ్‌, వెంకటేశ్వర్లు, విజయ్‌బాబు, పురుషోత్తం, రవి, రామన్న, సతీష్‌, శ్యాంసుందర్‌, దామోదర్‌, వెంకన్న పాల్గొన్నారు.



తొర్రూరులో సీడీ ఆవిష్కరిస్తున్న గోపా నాయకులు

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండల కేంద్రంతో పాటు బీరిశెట్టిగూడెం, ఆగపేట, దాట్ల గ్రామాల్లో శుక్రవారం సర్దార్‌ పాపన్న 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపా మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మహేష్‌గౌడ్‌, గుర్రం వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో గండినారాయణగౌడ్‌, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పెండింగ్‌ బిల్లులు చెల్లించాలి

మరిపెడ: ఉపాధి హామీ కూలీల పెండింగ్‌ బిల్లులను తక్షణమే చెల్లించాలని వ్యవసాయకార్మికసంఘం పట్టణ కార్యదర్శి బాణాలరాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రాంపూర్‌, బుర్హానపురం, గుండెపుడి, ఉల్లేపల్లి, అబ్బాయిపాలెం గ్రామాల్లో పనులు లేక కూలీలు వలస వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో తాటికొండ అనంతాచారి, నందిపాటి వెంకన్న, ఎల్లయ్య, దేవయ్య, సత్తిరెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు సర్పంచ్‌ రణధీర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామ ప్రజల ఆర్థిక సహకారంతో ఆలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యాకూబ్‌రెడ్డి, వెంకన్న, శ్రీకాంత్‌, ఎల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌ బస్సును ఢీకొన్న ఆటో

మరిపెడ: స్కూల్‌బస్సును ఆటో అతివేగంతో ఢీకొనడంతో ముగ్గురికి గాయాల య్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. శుక్రవారం మండల కేంద్రంలోని స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా ఎదుట స్కూల్‌ బస్సు రోడ్డు దాటుతున్న క్రమంలో మండలంలోని రాంపూర్‌ గ్రామానికి చెందిన ఆటో అతి వేగంతో బస్సును ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న రాంపూర్‌ గ్రామానికి చెందిన అశోక్‌, చిల్లంచర్ల గ్రామ శివారు మల్లమ్మకుంటతండాకు చెందిన బానోతు వీరమ్మ, నర్సింహులపేట మండలపెద్దనాగారానికిచెందినవెంకన్న,బుచ్చిరాములుకు గాయాలయ్యాయి.

బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్‌

తొర్రూరు: పట్టణ కేంద్రానికి చెందిన జలగం శ్రీనివాస్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ శుక్రవారం నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఐక్యత కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాజ్యాధికారం కోసం బీసీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తన నియామకం కోసం సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



నియమక పత్రం అందుకుంటున్న జలగం శ్రీనివాస్‌

ఘనంగా మాధవరెడ్డి పుట్టినరోజు

నర్సింహులపేట: నర్సంపేట ఎమ్మెల్యే, కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు దొంతు మాధవరెడ్డి పుట్టినరోజుని మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాహుల్‌ యువసేనా జిల్లా అధ్యక్షుడు వంగవీటి నరేష్‌ కేక్‌కట్‌ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో డొనికని మహేష్‌, గుగులోతు సుమన్‌, మొగులగాని యాదగిరి, నరేష్‌, సుధాకర్‌, మహేష్‌, కిరణ్‌ పాల్గొన్నారు.

బాల వికాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం

తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో శుక్రవారం బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిమల్లీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు స్వరూప్‌ కుమార్‌ వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నరేష్‌, సాయిబార్గవ్‌, రమేష్‌, రమ, శైలజా, ప్రభాకర్‌, గౌరిశంకర్‌, పాష, స్వామి పాల్గొన్నారు.

వంతడుపులలో ..

నర్సింహులపేట: బాల వికాస ఆధ్వర్యంలో మండలంలోని వంతడుపల గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హన్మకొండకు చెందిన ప్రముఖ వైద్యులు అశోక్‌రెడ్డి, తిరుపతి, ఈశ్వర్‌, ఎంఎస్‌రెడ్డిల పర్యవేక్షణలో 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌సోమక్క, వీడీసీచైర్మన్‌ మధుసూదన్‌రెడ్డి, బాలవికాసకోఆర్డినేటర్‌ సుకన్య, కిషన్‌రావు,రాములు, నిరంజన్‌ పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన ఎంఆర్‌ టీకాల కార్యక్రమం

తొర్రూరు: వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం రెండోరోజు పెద్దవంగర, తొర్రూరు మండలాల పరిధిలో మీజిల్స్‌ రూబెల్లా టీకాలను వేశారు. పట్టణ కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యుడు విజయ్‌ కుమార్‌ మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు బాల బాలికలకు తప్పని సరిగా మీజిల్స్‌ రూబెల్లా టీకాలను వేయించాలని కోరారు. అన్ని పాఠశాల ల్లో టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యభట్ట స్కూల్‌ కరస్పాండెంట్‌ మధుకర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దంతాలపల్లిలో వాక్సినేషన్‌లో పాల్గొన్న రామారావు

వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం చేయొద్దు : డిప్యూటీ డీఎంహెచ్‌వో

దంతాలపల్లి: మీజిల్‌, రుబెల్లా వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం చేయొద్దని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో రామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో వ్యాక్సిన్‌ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు సీతారాంరాజు, అక్రమ్‌, సీహెచ్‌వో బాలాజీనాయక్‌ తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణాలపై

దాడులు

మూడు కేసులు నమోదు

మహబూబాబాద్ అగ్రికల్చర్ : మహబూబాబాద్‌లోని ఆగ్రోస్ ఎరువుల దుకాణంపై శుక్రవారం తూనికలు, కొలతల శాఖ అధికారి కె.మనోహర్ ఆధ్వర్యంలో అకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటాష్ 50 కిలోల బస్తాలను తూకం వేయంగా సుమారు రెండు కిలోల వరకు తక్కువ ఉన్నట్లు గుర్తించామన్నారు. 10 బస్తాలు తూకం వేయగా అన్నీ తక్కువ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. దీంతో ఆ గ్రోమోర్‌షాపు యాజమాన్యంపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నెల్లికుదురులోని లక్ష్మి ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహించగా పురుగుల మందుల డబ్బాపై ఎమ్మార్పీ ధర లేదని, అలాగే ఆ షాపులో ఎలక్ట్రానిక్ కాంటకు స్టాంపింగ్ వేయించలేదన్నారు. దీంతో ఆ షాపు యజమానిపై రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: నేనే రాజు నేనే మంత్రి
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: ప్రతిక్షణం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమినిస్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవి మాల్: లై, జయ జానకి నాయక
శ్రీదేవి మాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవి మాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట

భవాని: జయ జానకి నాయక
శాంభవి: నేనే రాజు నేనే మంత్రి

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నక్షత్రం

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

వికలాంగుల కులాంతర వివాహం..

జతకలిపిన చైతన్య వికలాంగుల సమాఖ్య



వివాహ బంధంతో ఒక్కటైన వికలాంగులు రాంబాబు, భారతి

బయ్యారం : వరకట్న దురాశ, పిశాచీతో సవాలక్ష అభ్యంతరాలు తెలిపే నేటి సమాజంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇరువురు వికలాంగులు ధృడ సంకల్పంతో కులాంతర వివాహం చేసుకోవడం అందరిని ఆలోచింపజేసింది. వీరి జంటకు బయ్యారంలోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపం వేదికైంది. బయ్యారం మండలంలోని గంధంపల్లి గ్రామానికి చెందిన శామకూరి వెంకన్న హైమావతిల కుమారుడు రాంబాబు బీఎడ్ పూర్తిచేసి కొంతకాలంగా ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే వికలాంగుల సంక్షేమ పనుల నిమిత్తం తరుచూ ఖమ్మంలోని సంబంధిత కార్యాలయానికి వెళ్తున్న రాంబాబుకు ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గొల్లచర్లకు చెందిన హక్కుర్ భారతితో మూడేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న వీరు ఇదే విషయాన్ని చైతన్య వికలాంగుల సమాఖ్య సంఘం దృష్టికి తీసుకెళ్లారు. అయితె వీరి కులాంతర వివాహానికి భారతి కుటుంబ సభ్యులు అడ్డుచెప్పినప్పటికీ భారతి మాత్రం రాంబాబునే వివాహమాడేందుకు ముందుకువచ్చింది. దీంతో చైతన్య వికలాంగు సమాఖ్య సంఘం శుక్రవారం హిందూ సంప్రదాయబద్ధంగా బయ్యారంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి కల్యాణ మండపంలో వివాహం జరిపించింది. వివాహానికి హాజరైన పెద్దలు నూతన వధూవరులను దీవించి తోచినంత చేయుతనందించారు.

రాంబాబు, భారతీలను ఆశీర్వదించిన వారిలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోఆర్డీ చంద్రశేఖర్, కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్, కార్యదర్శి కుటుంబరావు, వికలాంగుల సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బూరుగుల ఉపేందర్, బయ్యారం, కామెపల్లి మండలాల వికలాంగుల సంఘం అధ్యక్షుడు బండి నర్సయ్య, సత్యనారాయణతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన వికలాంగులు, పెద్దలు నిర్మల, శంకర్, లింగన్న, సహదేవుడు, సత్యవతి, జయమ్మ, లింగస్వామి, వెంకటేశ్వర్లు, సత్యం, వెంకటమల్లు ఉన్నారు. కాగా కులాంత వివాహమాడిన తమకు జీవనోపాధి నిమిత్తం ప్రభుత్వం తగు ప్రోత్సాహం అందించాలని రాంబాబు, భారతీలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

డీసీసీబీ పాలక వర్గానికి అందిన ఉత్తర్వులు

హన్మకొండ టౌన్ : హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలక వర్గాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర సహకార కమిషనర్ ఎం.వీరబ్రహ్మం జారీ చేసిన ఉత్తర్వులను బ్యాంకు అధికారులు సభ్యులకు అందజేశారు. ఈ నెల 16వ తేదీతో జారీ అయిన ఉత్తర్వులు గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులకు అందగా, శుక్రవారం 22మంది డీసీసీబీ పాలకవర్గ సభ్యులకు స్వయంగా అందజేశారు. రద్దు ఉత్తర్వులు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే స్పష్టమైన సమాచారం అందులో పేర్కొనలేదు. దీంతో ప్రత్యేక అధికారిగా నియామకమైన వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఎప్పుడు చార్జ్ తీసుకుంటారు, రద్దుఉత్తర్వులు వెంటనే అమలులోకి వచ్చినట్లేనా లేక ఏమైనా గడువుందా? అనే విషయమై డీసీసీబీ అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైన జంగా..

రద్దు ఉత్తర్వులు అందుకున్న పాలకవర్గ సభ్యులు మరోసారి కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు డైరెక్టర్లు భేటీ అయి కోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పదవీకాలం ఆరు మాసాలు ఉన్న సమయంలో రద్దు చేయకూడదని సహకార చట్టంలో ఉందని పేర్కొంటున్న సభ్యులు తమకు కోర్టులో న్యాయం జరుగుతుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు అందిన నోటీసులకు సమాధానం చెప్పకుండానే పాలకవర్గాన్ని రద్దు చేయడం సరికాదనే వాదనను వినిపిస్తున్నారు. కాగా, పాలక వర్గం పదవీ కాలం జనవరితో ముగియనుంది. మరో నాలుగు మాసాల పదవీ కాలం ఉండగా పలు అవినీతి ఆరోపణలపై పాలక వర్గం రద్దు కావడం చర్చనీయాంశమైంది.

ఎల్బీ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు

కాకతీయ కాలనీ(హన్మకొండ) : వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో 2017-18 ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఎన్‌సీసీ, ఆర్మీ(బాలుర) ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్‌రావు ఎన్‌సీసీ యువతకు ఓ రోల్ మోడల్ అని అన్నారు. కష్టపడి సాధించుకున్న ఎన్‌సీసీ సీటును ఇష్టంతో పూర్తి చేసి తమ ప్రతిభ చాటుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తెలంగాణ బెటాలియన్ సుబేదారి మేజర్ యశ్వంత్ సింగారే, హవల్దార్ మేజర్ వీరాంజనేయులు, హవల్దార్ మేయర్ మంగేష్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ సదానందం, సీనియర్ అండర్ అధికారి కె.నరే శ్, యు. వినయ్‌కుమార్, అఖిల్, దినేష్, 400 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలి

న్యాక్ గ్రేడ్ కోసం కృషి చేయాలి

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

కాళోజీ జంక్షన్(హన్మకొండ): రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలని ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి అన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, జేసీ దయానంద్, కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్నలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో వర్సిటీ విద్యా వ్యాప్తి కోసం 2017-18 సంవత్సరానికి రూ.420కోట్లు కేటాయించామని చెప్పారు. ఓయూకురూ.200కోట్లు, కేయూకు రూ.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు గాను 1,551 అధ్యాపక పోస్టులను మంజూరీచేసి భర్తీ చేసే ప్రక్రియ చేపట్టామని కడియం శ్రీహరి తెలిపారు. ఈ ఏడాది 1,051 పోస్టులు, వచ్చే ఏడాది 490 పోస్టుల భర్తీ చేస్తామని తెలిపారు. న్యాక్ గుర్తింపుకోసం గ్రూపు రాజకీయాలు వీడి సమష్టిగా పనిచేయాలని హెచ్చరించారు. వర్సిటీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం స్థానంలో ఉస్మానియా వర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సెంటినరీ బ్లాక్ పేరుతో నూతనభవనం నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. రూ.10కోట్ల ఖర్చుతో 1,500 మంది కూర్చొనే విధంగా ఆడిటోరియం భవనం, రెండు కాన్ఫరెన్స్ హాల్స్‌తో పాటు ఇతర సౌకర్యాలు ఉండేట్లు భవనం నిర్మించేందుకు రెండు నెలల్లో ప్రతిపాదనలు, డీపీఆర్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ దయానంద్‌ను కడియం ఆదేశించారు. నిట్, ప్రైవేట్ కన్సల్టెన్సీ సహాయంతో డీపీఆర్ సిద్ధం చేయిస్తామని జేసీ చెప్పారు. రాష్ట్రంలో ఉస్మానియా, కేయూలతో పాటు జేఎన్‌టీయూ న్యాక్ గ్రేడ్ కోసం ఈ నెలలోనే బృందం పర్యటన ఉందని తెలిపారు. అంతకు ముందు ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో కలియతిరిగారు. శిథిలావస్థకు చేరిన ఆడిటోరియంలోనూతన భవనం నిర్మించేందుకు అధికారులతో అప్పటికప్పుడు చర్చించారు. భవనం లోపల కుర్చీలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులతో భవనం ప్రస్తుత స్థితిని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ బి.వీరేందర్, కార్పొరేటర్ జోరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖండాంతరాలు దాటిన ప్రేమ

కాజీపేట అబ్బాయి..ఇంగ్లాండ్ అమ్మాయి

కాజీపేట చర్చిలో ఒక్కటైన ప్రేమజంట



గుర్రపు బగ్గీలో ఊరేగుతున్న నూతన దంపతులు కిరణ్‌కుమార్, రిబెక దొడ్డాస్

కాజీపేట (వరంగల్ అర్బన్ జిల్లా) : కాజీపేట అబ్బాయి... ఇంగ్లాండ్ అమ్మాయి... మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇరువైపులా పెద్దలను ఒప్పించారు. ఈ క్రమంలో కాజీపేటలోని ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో శుక్రవారం ఒక్కటయ్యారు. వివరాల్లోకి వెళితే... కాజీపేట దర్గాకుచెందిన మరియన్న-ఆరోగ్యమ్మల కుమారుడు మాదాను కిరణ్‌కుమార్ కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసి అక్కడే జాబ్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన స్టీఫెన్ దొడ్డాస్-నాన్సీక్లేరీల ఏకైక కూతురు రిబెక దొడ్డాస్ కూడా ఆస్ట్రేలియాలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసి ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తోంది. ఈ క్రమంలో వీరిద్దరు తమ తమ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో నిత్యం కలుసుకునే వారు. ఈ స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు పెళ్లిచేసుకుందామని నిశ్చయించుకోగా ఇరుకుటుంబాలు అంగీకరించలేదు. అయినా మూడు సంవత్సరాలుగా ఇరుకుటుంబాల పెద్దలను ఒప్పించారు ఈ ప్రేమికులు. మొత్తంగా ఇరువురు పెద్దల సహకారంతో శుక్రవారం కాజీపేట ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో క్రైస్తవ మతాచారం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి ఇరువురి కుటుంబీకులు, పెళ్లికొడుకు, పెళ్లికూతురు స్నేహితులు హాజరై వధూవరులు ఆశీర్వదించారు. చర్చి ఫాదర్ బాలశౌరి క్రైస్తవ మతం ప్రకారం వివాహం చేశారు.



పెళ్లి కూతురు రిబెక దొడ్డాస్‌కు తాళి కడుతున్న కిరణ్‌కుమార్

నగరంలో ఊరేగింపు..

వివాహం అనంతరం ఇరువురు కుటుంబాలు బ్యాండ్ మేళాలో డ్యాన్సులు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా పెళ్లికూతురు తరుపు బంధువులు ఇంగ్లాండ్ వాసులు, మహిళలు, యువకులు, బ్యాండ్ మేళాలో రెండు గంటలు స్టెప్పులేస్తూ ఎంజాయ్ చేశారు.

వరంగల్ సిటీ ఎంతో అద్భుతం..

- స్టీఫెన్ దొడ్డాస్ (పెళ్లికూతురు తండ్రి)

నా కూతురు ఇండియన్ వాసుడైన కిరణ్ కుమార్‌ను పెళ్లి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. కూతురు పెళ్లి కోసం రెండు రోజులక్రితం వరంగల్‌కు వచ్చా. ఇక్కడ వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి చూశా... చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇంకా మూడు రోజులు ఇక్కడే ఉండి వరంగల్‌సిటీ మెత్తం నా కుటుంబానికి చూపిస్తా.

చురుకుగా వెల్‌నెస్ సెంటర్ పనులు

ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ఏర్పాటు

హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో కొనసాగుతున్న పనులు



కొనసాగుతున్న వెల్‌నెస్ సెంటర్ పనులు

హన్మకొండ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయులకు ఉచిత అవుట్‌పేషెంట్(ఓపి) సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకానికి సంబంధించిన వెల్‌నెస్ సెంటర్(ఆరోగ్యకేంద్రం)పనులు చురుకుగా సాగుతున్నాయి. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 14 వెల్‌నెస్ సెంటర్లకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వరంగల్ అర్బన్‌జిల్లాలోని ప్రసూతి ఆస్పత్రి ప్రాంగణంలోని డిస్ట్రిక్ట్‌ట్రైనింగ్ సెంటర్ భవంతిలో ఏర్పాటు చేస్తున్నారు. దసరా నాటికి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈవెల్‌నెస్ సెంటర్‌లో పాత్రికేయులు, ప్రభుత్వ ఉద్యోగులు అత్యవసర వైద్య కేసులలో నేరుగా వెళ్ళి ఆరోగ్య కార్డులు చూపించి వైద్య సేవలు పొందవచ్చు.

అవుట్ పేషెంట్ చికిత్సలు..

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వెల్‌నెస్ సెంటర్‌లో పలు రకాల అవుట్ పేషెంట్(ఓపి) చికిత్సలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రాథమిక పరీక్షలు వైద్య పరీక్షలు చేసి ప్రత్యేక పరీక్షల కోసం రెఫర్ చేస్తారు. అదేవిధంగా మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు రోగులకు అందించనున్నారు. అందుబాటులో లేని ప్రత్యేక పరీక్షల కోసం అనుసంధానం చేసుకోబడిన పరీక్షా కేంద్రాలకు పంపిస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌కు సంబంధించిన అధికారాలు, అధికారులు, నిర్వహణ బాధ్యతలు మొత్తం ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఈజేహెచ్‌ఎస్ హైదరాబాద్ పర్యవేక్షించనున్నారు. మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు, ఇతర వైద్య ఉపకరణాలు అన్ని టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ, సీజీహెచ్‌ఎస్, ఈఎస్‌ఐ, ఎన్‌ఐఎంఎస్ ద్వారా సమకూరుస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రూ.34.02కోట్లు, మందుల కోసం రూ.91కోట్లు, అవుట్ పేషెంట్ చికిత్సల కోసం రూ.45.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

సెంటర్‌కు మంజూరైన పోస్టులు..

ఈ వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రభుత్వం 45 పోస్టులను మంజూరు చేసింది. అందులో ఎంబీబీఎస్-03, స్పెషలిస్టులు(ఆర్థో, కార్డియాలజిస్టు తదితరులు)-03, అప్తమాలజిస్టు-01, జనరల్ మెడిసిన్-01, గైనకాలజిస్టు-01, జనరల్ ప్రాక్టిషనర్-01, డెంటల్ డాక్టర్స్-04, పిడియాట్రిషన్-01, రేడియాలజిస్టు-01, ఫిజియోథెరపిస్టు-02, బయోకెమిస్ట్-02, మైక్రో బయాలజిస్టు-02, ల్యాబ్ యూఎస్‌జీ(అల్ట్రా సౌండ్)-01, ఫార్మసిస్టు-03, ల్యాబ్ టెక్నిషియన్-04, రేడియోగ్రాఫర్-01, జీఎన్‌ఎం(నర్సు)-03, కంప్యూటర్ డాటాఎంట్రీ-04, డెంటల్ అసిస్టెంట్-02, వార్డుబాయ్-03, ఎలక్ట్రిషియన్-01, ఎగ్జిక్యూటివ్ హెచ్‌ఆర్-01 పోస్టులు ఉన్నాయి.

హేమాచలుడి సన్నిధిలో దేవాదాయ శాఖ మంత్రి సతీమణి

మంగపేట (జయశంకర్ జిల్లా) : జిల్లాలో మరో యాదాద్రిగా పేరు గాంచిన మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘూవాచార్యులు, ముక్కమళ్ల రాజశేఖరశర్మతో పాటు అర్చక బృందం ఆమెకు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. స్వామి వారికి తిలా, తైలాభిషేకాలు చేయించి శేషవస్త్రాలను అలంకరించి దర్శనం గావించారు. లక్ష్మీనృసింహ స్వామి దర్శనానంతరం విజయలక్ష్మి అమ్మవార్లయిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిలకు పూజలు చేసి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి సతీమణి

అర్చక బృందం ఆమెకు స్వామి వారి విశిష్టత, చరిత్రను వివరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరంచింతామణి జలధారల వద్దకు వెళ్లి పరిశీలించారు.

జయశంకర్ జిల్లాలో భారీ వర్షాలు

● ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు ● పలుచోట్ల వాహనాల రాకపోకలు బంద్



కన్నాయిగూడెం మండలంలో సప్తవాగును దాటుతున్న ప్రజలు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం రాత్రి, శుక్రవారం పలుచోట్ల భారీ వర్షాలు పడ్డాయి. గణపురం మండలంలో మోరంచ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగవతలి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కన్నాయిగూడెంలోని కంతనపల్లి గ్రామసమీపంలో సప్తవాగు ప్రధానరోడ్డుపై ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రవాణా సాకర్యం నిలిచిపోయింది. అలాగే మహాముత్తారం మండలం కనుకునూర్ వద్ద గల వాగు నిండుగా ప్రవహిస్తోంది. జిల్లాలో పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని మంగపేట, కాటారం, గణపురం, ఏటూరునాగారం, కన్నాయిగూడెం,మహాముత్తారం, ములుగు మండలాల్లో వర్షం ప్రభావం అధికంగా ఉంది.

చేనేత రంగం అభివృద్ధికి కృషి

రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్ తెలిపారు. మహదేవపూర్ మండలాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన సమీపంలోని అడవుల్లో ఉన్న మల్బరీ నర్సరీల్లో పట్టుపురుగుల పెంపకాన్ని పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. అనంతరం టస్సర్ కాలనీకి వెళ్లి కార్మికులు టస్సర్ బట్టల్ని నేస్తున్న యంత్రాలను చూసి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున చేనేత కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పిన ఏడీ మదన్‌మోహన్ దసలి పట్టు దుస్తులు నేస్తున్న నేత కార్మికులకు 5 స్టాల్స్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో టస్సర్ దుస్తులకు మరింత ప్రచారం కల్పించినట్లు అవుతుందని ఆయన ప్రకటించారు. టస్సర్ కార్మికులకు సోలార్ యంత్రాలతో పాటు అద్దకానికి డ్రైయింగ్ మెషిన్‌లు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ చేతితోనే దారం తీసే విధానం కొనసాగుతోందని, 75 శాతం సబ్సిడీపై దారం తీసే బునియా మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.10వేలు ఉండే ఈ మిషన్‌కు రూ.2,500 చెల్లిస్తే సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉత్తాడ నేత కార్మికులకు



మాట్లాడుతున్న చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్

నిలయమని, అక్కడికి తీసుకెళ్లి చేపడుతున్న పద్ధతులపై అవగాహన కల్పిస్తామన్నారు. తమకు మరిన్ని షెడ్ల నిర్మాణం చేయాలని కార్మికులు కోరగా స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధును కలవగా చేనేత కార్మికులకు అన్ని రకాల సహాయం ప్రభుత్వం తరపున చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ కరీంనగర్ ఏడీ దేవే ందర్, వరంగల్ అర్బన్ ఏడీ మురళీధర్‌రెడ్డి, మహదేవపూర్ సెరికల్చర్ ఆఫీసర్ మహేందర్, టెక్నికల్ అసిస్టెంట్ బాపు, సిద్దేశ్వర టస్సర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గొర్రె బాపు, గోరెంటల వీరయ్య పాల్గొన్నారు.

కేసముద్రంలో మొక్కజొన్నల లారీ పట్టివేత

అక్రమంగా విక్రయించేందుకు నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు మొక్కజొన్నల లోడుతో వచ్చిన ఓ లారీని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న 250 క్వింటాళ్ల మొక్కజొన్నల విలువ రూ.4లక్షల వరకు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మార్కెట్‌కు ఉదయం వేళ లారీలో లోడు తీసుకువచ్చిన డ్రైవర్ సరుకు అందులో ఉండగానే కొంతమందితో బేరసారాలు సాగించాడు. లారీ నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్ వేసి మరో నెంబరు ఉండడంతో యార్డులోని ఒకరికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో మార్కెట్‌కు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా సదరు డ్రైవర్ ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన అన్నవరపు భాస్కర్‌గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. లారీకి యజమానిసైతం భాస్కరేనని, ఫైనాన్స్ డబ్బులు చెల్లించకుండా తప్పించుకునేందుకు ఇలా నెంబరు ప్లేట్ మార్చుకుని తిరుగుతున్నట్లు ప్రాథ



కేసముద్రం మార్కెట్‌లో పోలీసులు పట్టుకున్న మొక్కజొన్నల లారీ

మిక విచారణలో తేలినట్లు చెప్పారు. ఇటీవల తొర్రూరు వద్ద జరిగిన హత్య కేసులో భాస్కర్ అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చినట్లు తెలిపారు. అయితే మొక్కజొన్నల లోడు కోదాడ నుంచి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు లారీ లోడు రాగానే ఒకరిద్దరు శాంపిల్స్ తీసుకువెళ్లినట్లు తెలియడంతో మార్కెట్ కార్యాలయంలోని సీసీ వీడియో ఫుటేజిని ఎస్సై పరిశీలించారు.

ప్రభుత్వాన్ని మార్చే సమయం వచ్చింది



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్

తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి: తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీని మార్చే సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాన్ని మార్చడానికి వెనుకడుగు వేసేది లేదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో శుక్రవారం తెలంగాణ ఇంటి పార్టీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధించడమే ఏకైక లక్ష్యంగా తమ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణలో పేదలకు, బడుగులకు, బలహీన వర్గాలకు, ఉద్యమకారులకు గౌరవం లేదని, మరో ప్రత్యామ్నాయ పార్టీ కావాలన్నారు. దళితులు, అట్టడుగు వర్గాల వారందరూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబం డ్రగ్స్, ఇసుక మాఫియా లాంటి అడ్డాగా మారిందన్నారు. వచ్చే ఐదేళ్ల వరకు తన కొడుకైన కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అంటాడని, ఆయన కూడా తన కొడుకు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటాడని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ పార్టీకి చెక్‌పెట్టే దమ్మున్న పార్టీ తమదేనని, అన్నివర్గాలు కలిసి కట్టుగా పోరాడితే విజయం సాధించవచ్చునని ఆయన తెలిపారు.

ఢిల్లీలో కేజ్రీవాల్, కేరళ, త్రిపురలో కమ్యూనిస్టు పార్టీలు, బహుజన పార్టీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోరాటాల ద్వారానే అధికారాలు సాధించాయని చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. అలాగే వారి పోరాటాలను, సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా వెనుకడు వేయకుండా తెలంగాణ ప్రభుత్వంపై పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అద్దెకొంప మాదిరిగా తయారైందని, ఆ పార్టీలో దొంగలను, ద్రోహులను చేర్చుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పడకముందు అందరం కలిసి ఇంటి పార్టీలాగా కొట్లాడుదామని చెప్పిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచిపోయారని అన్నారు. కాగా, శంకర్ చౌహాన్ బృందాన్ని చెరుకు సుధాకర్‌రెడ్డి పార్టీలో చేర్చుకున్నారు. ఈసమావేశంలో మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఏపూరి సోమన్న, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సారయ్య మృతదేహం

విధి నిర్వహణలో ఏఎస్సై మృతి

మంగపేట(జయశంకర్ జిల్లా): మంగపేట ఏఎస్సై దోబె సారయ్య (65) శుక్రవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన దోబె బుచ్చయ్య-ఎల్లమ్మ దంపతుల కుమారుడైన సారయ్య 1984 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్‌గా, హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించారు. సారయ్య రెండేళ్ల క్రితం ఏఎస్సైగా పదోన్నతిపై మంగపేటకు వచ్చారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తుండగా ఛాతినొప్పి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి పోలీసులు వెంటనే 108 వాహనంలో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా, సారయ్య అత్తగారి గ్రామమైన ములుగు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని పంచోత్కులపల్లిలో సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ఏఎస్సై సారయ్యకు భార్య సమ్మక్క, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సారయ్య మృతదేహాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, సీఐ దూరిశెట్టి రఘుచందర్, స్థానిక ఎస్సై అరికూటి మహేందర్ యాదవ్, కానిస్టేబుళ్లు, సిబ్బంది సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

డోర్నకల్ : డోర్నకల్ అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం ఓద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రవి రాజ్(50) కుమారుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ తీసుకువస్తానని ఇంటి వద్ద నుంచి బయలుదేరాడు. గొల్లచెర్ల వైపు నుంచి డోర్నకల్‌కు వస్తుండగా అంబేద్కర్‌నగర్‌లో ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొనడంతో రవిరాజ్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

భయం..భయంగా...ఆరుబయటకి..


అద్దె ఇంటిలో కొనసాగుతున్న పాఠశాలలో విద్యార్థులు

- అద్దెభవనంలో రామన్నపేట పీఎస్
- సమస్యల మధ్య విద్యార్థుల చదువులు
- 55 మంది విద్యార్థులకు.. ఇద్దరే ఉపాధ్యాయినులు
- రూ.5గ్రాంటుతోనే సంవత్సరమంతా పాఠశాల నిర్వహణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాకేంద్రంలోని రామన్నపేట ప్రాథమిక పాఠశాల అస్తవ్యస్తంగా, అసౌకర్యాల నడుమ సాగుతోంది. పక్కా భవనం లేకపోవడంతో గత 17సంవత్సరాలుగా అద్దెభవనాల్లోనే కొనసాగుతోంది. ప్రస్తుత అద్దె భవనంలో ఎలాంటి సౌకర్యాలు లేవు. మరుగుదొడ్లు కూడ లేకపోవడంతో ఒకటికీ..రెంటికీ పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి విద్యార్థులు వెళ్తున్నారు. గతంలో రెండు సార్లు పాఠశాలనిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరీ చేసినప్పటికీ కాలనీలో ప్రభుత్వం స్థలం కేటాయించకపోవడతో వచ్చిన నిధులు వేరే పాఠశాలలకు కేటాయించాల్సిన పరిస్థితి వచ్చిందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు సంవత్సరానికి విడుదలయ్యే రూ.5వేల గ్రాంటుతోనే అన్ని సర్దుకుపోవాల్సిన పరిస్థితి. ఇందులో నెలకు రూ.300 అద్దె చెల్లించాలి. ఇక మిగిలిన మొత్తంతో నిర్వహణ చేయాలి. కాలనీ చివరలో ఉండే పాత భవనంలో రామన్నపేట కాలనీలో 2001 నుంచి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సిర్వహిస్తున్నారు. పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతిలో 55 మంది విద్యార్థులుండగా ఇరువురు ఉపాధ్యాయినీలు ఉన్నారు. ఒకటవ తరగతిలో 19, 2వ తరగతిలో 8, 3వ తరగతిలో 10, నాలుగవ తరగతిలో 9, ఐదవ తరగతిలో 9 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

కలెక్టర్ గారు కాస్త కనికరించరూ..

రామన్నపేట కాలనీలో అద్దెభవనంలో కొనసాగిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ ప్రీతీమీనాకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు, ఉపాధ్యాయులు మారినా కాలనీలో ఉన్న పాఠశాల స్థితిగతులు మారటంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కలెక్టర్ ప్రీతి మీనా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు తన ప్రత్యేక నిధుల నుంచి కోట్లాది రూపాయలు కేటాయిస్తూ విద్యారంగాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు.


ఆరుబయటకు వెళ్తున్న విద్యార్థులు

రామన్నపేట కాలనీలో అద్దెభవనంలో కొనసాగిస్తున్న పాఠశాలపై కరుణించి నిధులు కేటాయించి భవననిర్మాణం చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

'సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఉద్యమించాలి'



కురవిలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

కురవి: సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గీత కార్మికులు సమస్యలపై ఉద్యమించాలని కల్లుగీతకార్మిక సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గంధసిరి శ్రీనివాస్ అన్నారు. పాపన్న 367వజయంతిని పురస్కరించుకుని కురవిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో కత్తి రమణాకర్, వెంకన్న, రాజన్న, శ్రీను, విశ్వనాథం, తిరుమలయ్య పాల్గొన్నారు.

జయంతిని అధికారికంగా నిర్వహించాలి

డోర్నకల్ : సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంఘం మండల నాయకుడు గాదె నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని చిలుకోడు గ్రామంలో శుక్రవారం పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపేందర్, సతీష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

పాపన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

గార్ల : సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని గౌడ సంఘం జిల్లా నాయకుడు కందునూరి ఈశ్వరలింగం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద పాపన్న జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, అనంతరాములు, కృష్ణ, వెంకటరాజ్యం, రాజేందర్, విజయరాముడు, సత్యం పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం : సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని గీతకార్మిక సంఘం జిల్లా నిర్మాణ బాధ్యుడు మండారాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గీత సంఘం కార్యాలయంలో పాపన్న జయంతి ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో వెంకన్న, శ్రీను, వీరన్న, సత్యం, యాదగిరి, రవి, రమేష్, మధు, సంపత్ పాల్గొన్నారు.

'బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా మార్చాలి'


కంచర్లగూడెంలో ఓడీఎఫ్ సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో వై.వి.గణేష్

కురవి: మండలంలోని అన్ని గ్రామాల్ని బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చాలని డీఆర్‌డీవో గణేష్ అన్నారు. మండలంలోని కంచర్లగూడెంలో శుక్రవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలో 252కుటుంబాలు నివసిస్తుండగా 119ఇళ్లకు మరుగుదొడ్లు లేవన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న అందరికీ స్వచ్ఛభారత్ మిషన్ కింద రూ.12వేలు ఇస్తామన్నారు. సర్పంచ్ ముత్యం సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీవో ఏకాంబ్రం, ఈజీఎస్ సిబ్బంది భూపాల్‌రెడ్డి, వేణు, మంగ్యా, ఎఫ్ఏ మధు పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

గార్ల : మండలం జీవంచిపల్లిలో గంగమ్మ (84) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమెకు కుమారులు లేకపోవడంతో కూతురు పోసాని తలకొరివి పెట్టింది. గంగమ్మకు నలుగురూ కుమార్తెలే సంతానం కావడం. తల్లీ తన వద్దనే ఉండి మృతిచెందడంతో చిన్న కూతురైనా ఆమె తలకొరి పెట్టింది. ఈసంఘటన చూపరుల హృదయాలను కలిచివేసింది.


తల్లికి తలకొరివి పెట్టిన పోసాని

మీజిల్స్, రూబెల్లాను నిర్మూలించాలి

కురవి: చిన్నారులకు ప్రమాదకరంగా మారిన మీజిల్స్, రూబెల్లాను నిర్మూలించాలని తెలంగాణ పీఎంపీ, ఆర్‌ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కురవిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసంఘం మహబుబాబాద్, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు గౌరోజు రవీంద్రచారి, బి.వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను నియంత్రించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ర్యాలీలో గ్రామీణ వైద్యులు పూదూరి నారాయణ, కళాధర్‌రాజు, నజీర్ అహ్మద్, రాజు, పూర్ణచందర్‌రావు, శ్రీనివాసాచారి, కోనేటి వీరన్న, జాఫర్‌ఖాన్, యాఖుబ్, ఖాజా పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ

గార్ల : టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ఠాపన కోసం శుక్రవారం స్థానిక పోలీస్ సమీపంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిసింగ్‌నాయక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారన్నారు. ప్రతి కార్యకర్త ఆయన ఆశయసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రసాద్, కత్తి సత్యం, దశరథ్, తాతా గణేష్, మాధవి, వినోద, యాదగిరి, రమేష్, లింగయ్య పాల్గొన్నారు.

ఎస్సీ సబ్సిడీ రుణాల గడువు పెంచాలి

బయ్యారం : ఎస్సీ సబ్సిడీ రుణాల గడువును పెంచాలని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో జరిగిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరానికి సంబంధించిన రుణాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాజేష్, శేఖర్, సురేష్, రామారావు, గణేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ రేషన్ డీలర్ మృతి

డోర్నకల్ : డోర్నకల్ ఇందిరానగర్‌కు చెందిన మాజీ రేషన్‌డీలర్ అల్లిసత్తిరెడ్డి(64)గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. శుక్రవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడుగతంలో వీఆర్వోగా పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత డీలర్‌గా విధులు నిర్వహించారు. గురువారం రాత్రి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు.మృతుడికిభార్య, ఆరుగురుకుమార్తెలు, ఒకకుమారుడు ఉన్నారు.

కుండపోత వర్షం.. చెరువులకు జలకళ


భారీ వర్షానికి నిండిన గంగారంపెద్దచెరువు

గంగారం: మండలంలో శుక్రవారం తెల్లవారుజామునుంచి వర్షం కుండపోతగా కురుస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెరువులన్ని నిండి జలకళను సంతరించుకున్నాయి. గిరిజన రైతులు ఆకాశవాయి పంటభూముల్లో నాట్లకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే పంట వేసిన రైతులకు ఈ వర్షం ఊరట నిచ్చింది.

వర్షానికి కూలిన ఇల్లు

కురవి : మండల కేంద్రంలోని 7వవార్డులో వర్షానికి తడుసు వీరభద్రం ఇల్లు శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఇంటి పైకప్పు పెద్ద దూలం విరిగిపోవడంతో కప్పు కూలింది. ఇంట్లో ఉన్న వారు అప్రమత్తమై బయటకు పరిగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారు. ఈ సంఘటనలో ఇంట్లోని సామాగ్రి ధ్వంసం కాగా రూ.2లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

పాఠశాలలో నిలిచిన వర్షం నీరు

కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యాతండా డీనోటిఫై ట్రైబల్ ప్రైమరి స్కూల్‌లో వర్షపునీరు నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు, పాఠశాలకు మధ్య లోతుగా ఉండడంతో చిన్నవర్షానికి సైతం వర్షం నీరు నిలుస్తున్నాయి. సర్పంచ్, అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.


లింగ్యాతండా పాఠశాలలో నిలిచిన వర్షపు నీరు

ఫ్యాషన్ ఫొటోగ్రఫీకి భలే ఆదరణ

గణపురం (జయశంకర్ జిల్లా)

ఒకప్పుడు రీల్ కెమెరాలతో ఫోటోలు తీసే సమయంలో ఒక్కో పెళ్లికి 30 నుంచి 60 ఫోటోలు తీస్తే అదే పెద్దపెళ్లి అనుకునేవారు ఫోటోగ్రాఫర్లు. అంటే రెండు రీళ్లలో వచ్చే 60 ఫోటోలకు 1500కు మించి ఖర్చయ్యేది కాదు. ఇది పదేళ్ల క్రితం మాట. ఇప్పటి డిజిటల్ యుగంలో చాలామార్పులు వచ్చాయి. రీల్స్ పోయి డిజిటల్ మెమోరికార్డులు వచ్చాయి. కెమెరాల రేట్లు కూడా లక్షల్లో పెరిగాయి. ఫోటో, వీడియో కెమెరాల ధరలు పెరగడం ఫ్యాషన్ ఫోటోగ్రఫిలో గణనీయమైన మార్పులు రావడంతో చిత్రీకరణ ధరలు కూడా పెరిగాయి. క్వాలిటీతో పాటు ధరల్లోనూ రోజుకో మార్పు చోటు చేసుకుంటోంది.

ఉన్నత వర్గాల కుటుంబాల కార్యక్రమాలకు మూడు రోజుల పెళ్లి వేడుకతో పాటు నూతన జంట సాంగ్‌షూట్ (పాట చిత్రీకరణ)తో కలుపుకొని సుమారు రూ.5 లక్షల నుంచిరూ.10 లక్షల వరకు ఖర్చవుతోంది. ఈ కార్యక్రమంలో 8 నుంచి 10 మంది వరకు ఫోటో, వీడియోగ్రాఫర్లు పని చేస్తారు. ఇక మధ్యతరగతికి సంబంధించిన శుభకార్యాలకు రూ.3లక్షల నుంచి రూ.5 లక్షలకు మధ్య ఖర్చవుతుంది. ఈ కార్యక్రమాలలో 4 నుంచి 6 మంది వీడియో, ఫోటో గ్రాఫర్లు పని చేస్తారు.

ప్రస్తుత మార్కెట్లో కెనాన్ సిరీస్ కెమెరాల జోరు కొనసాగుతుంది. ఎక్కువగా వీటిని క్యాండీ ఫోటోగ్రఫీకి ఉపయోగిస్తున్నారు. అదే విధంగా అన్ని ఈవెంట్లలో డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తుండటంతో వాటికి ఆదరణ పెరుగుతోంది. ఒక్క రోజు డ్రోన్ కెమెరా అద్దె రూ.10 వేల వరకు ఉంటుంది. ఆల్బమ్ డిజైన్, ప్రింటింగ్‌లోను చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కో షీట్‌కు రూ. 500 నుండి రూ. 800 వరకు డిమాండ్ ఉంది.



ఫొటోగ్రఫీలో రాణిస్తున్న 'చంద్రకళ'

వెంకటాపురం(నూగూరు)

ఫొటోగ్రఫీలో ఏజెన్సీ యువకుడు చంద్రకళ(శ్రీరాముల సదాశివప్రసాద్) రాణిస్తున్నాడు. తన కెమెరాలో బంధించిన చిత్రాలతో రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే పలుసార్లు అవార్డులు అందుకున్నాడు. ఏజెన్సీలోని పచ్చని పల్లెల అందాలు, గిరిజన బతుకు చిత్రాలతో వారి జీవన విధానాన్ని బాహ్య ప్రపంచానికి కళ్లకుకట్టినట్లుగా తన కెమెరాలో బంధిస్తూ పలువురి మన్ననలు పొందాడు.



2008లో అవార్డు అందుకుంటూ..

వెంకటాపురం(నూగూరు)కు చెందిన సదాశివప్రసాద్ స్థానికంగా చంద్రకళ ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. ఫొటోగ్రఫీలో పలువురికి సుపరిచితుడు అయిన శివప్రసాద్ స్టూడియో పేరునే తన పేరుగా మార్చుకుని చంద్రకళగానే పరిచయం. ఇలా ఫొటోగ్రఫీలో రాణిస్తూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రకృతి విభాగంలో రెండు సార్లు అవార్డులు అందుకున్నాడు. 2008లో ప్రకృతి విభాగంలో పువ్వుపై సీతాకోక చిలుక వాలిన దృశ్యాన్ని తీసిన ఫొటోకుగాను వరంగల్‌లో జరిగిన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో రెండో బహుమతి గెలుపొందాడు. 2010లో గోదావరిలో జాలర్లు వల వేస్తుండగా తీసిన ఫొటోకు గాను ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో మరోసారి రెండో బహుమతి గెలుచుకున్నాడు. అంతేకాక రెండు సార్లు ప్రోత్సాహక అవార్డులు పొందాడు. 2012 అప్పటి జిల్లా కలెక్టర్ నుంచి ఏజెన్సీ గిరిజనుల బతుకు చిత్రాలకుఆను ప్రశంసాపత్రాలు అందుకున్నాడు. ఫొటోగ్రఫీలో రాణిద్దామనుకుంటున్న యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చంద్రకళ తీసిన దృశ్యం



అపురూప బంధాలను, మధురమైన క్షణాలను అజరామరం చేసేది ఫొటో. ఒకప్పుడు ఆల్బమ్‌లలో ఫొటోలు కలకాలం వుండేవికాగా, ఇప్పుడు కంప్యూటర్లలో, సెల్‌ఫోన్లలో ఒదిగిపోతున్నాయి. తీసిన మరుక్షణంలోనే ప్రపంచంలోని ఏ మూలకైనా వెళ్లిపోతున్నాయి. సాంకేతికత తెచ్చిన అనేక మార్పులు ఫొటోగ్రఫి ప్రాధాన్యతను అనూహ్యంగా పెంచాయి. రెండు దశాబ్ధాల క్రితం వరకు పెద్ద పెద్ద నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఫొటోగ్రఫీ నేడు భారీ పరిశ్రమగా విస్తరించి పోయింది. స్మార్ట్‌ఫోన్‌ల పుణ్యమా అని గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫొటో అందుబాటులోకి వచ్చింది. జర్మన్, జపాన్ దేశాల ఫొటో టెక్నాలజీ అనూహ్యంగా విస్తరించిన పోయిన నేపథ్యంలో కలర్ ల్యాబ్‌లు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ ప్రచార మాధ్యమంగా ఫొటోగ్రఫీ విరాజిల్లుతోంది. డిజిటల్ కెమెరాలు, స్టూడియోలు ప్రత్యేక ఉనికిని చాటుకుంటున్నాయి.

జ్ఞాపకాల పరిమళం ఫొటో..





- ప్రతి ఒక్కరి జీవితంతోనూ పెనవేసుకున్న బంధం
- కాలానుగుణంగా మారుతున్న ఫొటోగ్రఫీ
- స్మార్ట్‌ఫోన్లతో విస్తృతమైన ఆదరణ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం

వరంగల్ కల్చరల్

ఒకప్పుడు భారీ సైజ్ కెమెరాల్లో ఫిల్మ్ లోడ్ చేస్తే మహా అయితే 36 నుంచి 38 వరకు బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు వచ్చేవి. ఈ ఫిల్మ్‌ను ల్యాబ్‌లో డెవలప్ చేయించి ప్రింట్లను తీసుకునే విధానం గతంలో అవలంభించే వారు. పాత కెమెరాల్లో ఫిల్మ్ ఉపయోగించి తీసిన ఫొటోలు తక్కువ లైట్ కారణంగా లోపాలతో వున్నా వినియోగదారులు సర్దుకుపోయేవారు. అయితే దీనికి భిన్నంగా డిజిటల్ కెమెరాలు విస్తరించడంతో ఒక చిప్ మెమోరి ద్వారా 300 నుంచి వెయ్యి ఫొటోల వరకు ఇమేజ్‌లను తీసుకొని కంప్యూటర్లల్లో వేసుకొని నచ్చిన ఫొటోలను నిమిషాల్లో ఇష్టమొచ్చిన సైజ్‌లో నచ్చిన విధంగా ప్రింట్లు పొందే అవకాశం పెరిగి పోయింది.

అంతేగాక రూ. 50 వేల విలువైన కెమెరా, చిన్న ప్రింటర్ ఆధారంగా పాస్‌పోర్టు మొదలు పెద్ద సైజ్‌లో ప్రింట్లను అప్పటికప్పుడు అందించే విధానం అందుబాటులోకి వచ్చింది. అనంతరం లేజర్ టెక్నాలజీ విస్తరించడంతో నగరాల్లోనే గాక పెద్ద పెద్ద గ్రామాల్లోనూ ఫొటో స్టూడియోలు విస్తరించి ఫొటోగ్రఫిలో నాణ్యత కూడా పెరిగింది.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ నగరంతో పాటు జనగామ, మహబూబాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూర్, తదితర పట్టణాల్లో ఆధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ స్టూడియోలు వెలిశాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో పెద్ద బాడీ కెమెరాల స్థానాన్ని అగ్గిపెట్టె సైజ్‌లో లభ్యమయ్యే డిజిటల్ కెమెరాలు ఆక్రమించుకున్నాయి. రూ. 3 లక్షల విలువ చేసే ఎస్ఎల్ఆర్ కెమెరాల నుంచి రూ. 6 వేల వరకు విలువ చేసే కొడాక్, కెనాల్, సోనీ, శామ్‌సంగ్, యాషిక తదితర పలు రకాల కెమెరాలు జిల్లాల్లో దర్శనమిస్తున్నాయి. ఒకవైపు మొబైల్ ఫోన్‌లలో తీసిన ఫొటోలతో పాటు డిజిటల్ కెమెరాల్లో బంధించిన దృశ్యాలు కూడా ఆధునిక లేజర్ టెక్నాలజీతో డిజిటల్ చిప్స్ ద్వారా ప్రింట్లు వేసుకునే పద్ధతి ప్రస్తుతం వరంగల్ జిల్లాల్లోని అన్ని పట్టణాల్లోనూ అందుబాటులో ఉంది.

ఫొటో పుట్టిన రోజు..

ప్రపంచ చరిత్రలో మొట్ట మొదటగా ఫొటోకు అంకురార్పణ జరిగింది ఆగస్టు 19వ తేదీనే. 1839వ సంవత్సరంలో ఫ్రాన్స్‌కు చెందిన డాగురే అనే శాస్త్రవేత్త గాజు పలకపై కొన్ని రసాయనాలు పోసి దానిని ఛాయాచిత్రంగా రూపొందించారు. అది ఆగస్టు 19నే కావడంతో అప్పటి నుంచి ప్రతీ యేటా ఈ రోజును ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

కాకతీయ కాలనీ (హన్మకొండ)

మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రఫి సాంకేతిక పరంగా శరవేగంగా పరిణామం చెందుతోంది. విశ్వంలోని వింతలు, అంతరిక్షంలోని గ్రహాల ఉనికిని, సముద్రగర్భంలోని నిక్షేపాలు సైతం తనలో బంధించే స్థాయికి ఎదిగింది. ప్రారంభంలో ఫొటోగ్రఫి అంటే ఓ అద్దానికి రసాయనాలు పూసి దాని ఆధారంగా ఫిల్మ్ డెవలప్ చేసి కావలసిన చిత్రాన్ని అందులో బంధించడమే. ఇదంతా ఓ పెద్ద తతంగంగా ఉండేది. ఫొటో తీసుకునే వ్యక్తికి ఫొటో దిగే ముందు ముందస్తు జాగ్రత్తలు సూచనలు చేసేవారు. ఆ తరువాత ఫొటోలను చిత్రించేవారు.

ఆ ఫొటోగ్రఫిలో వచ్చిన మార్పులలో భాగంగా బాడీ కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాయి. కలపతో చేసిన ఓ పెద్ద డబ్బా ఆకారంలో ఇత్తడి కవచంతో లెన్స్‌ను ఏర్పాటు చేసి కెమెరాను తయారు చేశారు. ఈ కెమెరాతో ఫొటో తీయాలంటే పెద్ద తతంగమే ఉండేది. ఒకే ఒక్క ఫిల్మ్ పెట్టి ఫొటో తీయాలి. దీన్నే కట్ ఫిల్మ్ కెమెరా అని కూడా అనేవారు. అది సరిగా రాకపోతే మరో నెగటివ్ ఫిల్మ్ పెట్టాల్సిందే. ఆ ఫోటోలు తీయడానికి ఉదయం నుంచి రాత్రి వరకు ఫొటోగ్రాఫర్ పడే పాట్లు వర్ణణాతీతం.

ఎన్నెన్ని మార్పులో!?

- శరవేగంగా పరిణామం చెందుతున్న ఫొటోగ్రఫి టెక్నాలజీ
- బాడీ కెమెరాల నుంచి స్మార్ట్‌ఫోన్ కెమెరాల దాకా...
- ఫొటోలు తీయడం ఇప్పుడు చిటికెలో పని
- కొనసాగుతున్న డిజిటల్ ఫొటోగ్రఫి యుగం

1982లో కలర్ ఫొటోలు....

యాషిక 635 కెమెరాలో 120 ఎంఎం ఫిల్మ్ రోల్‌ను వాడే వారు. ఈ కెమెరాలో 12 ఫొటోలను మాత్రమే తీసే అవకాశం ఉండేది. యషిక కెమెరా వచ్చిన తరువాత రంగుల ఫొటో తీసే సాంకేతికత అభివృద్ధి చెందింది.ఈ కెమెరా వచ్చిన తరువాత 110 ఎంఎం రోల్ ఫిల్మ్ ద్వారా ఒకే సారి రెండేసి పొటోలను తీయగలిగే స్థాయికి ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. 35 ఎంఎం నెగటివ్ ఫిల్మ్‌తో రహస్య చిత్రాలను తీయడానికి డిటెక్టివ్‌లు, పోలీసులు వాడేవారు. 1982లో కలర్ ఫొటోలు తీసే స్థాయికి ఫొటో గ్రఫీ అభివృద్ధి చెందింది. డార్క్ రూంలో ఎర్రని వెలుతురులో రసాయనాలతో నలుపు, తెలుపు ఫొటోలను చిత్రించడం కన్నా కలర్ ఫొటోలు చిత్రించడం కొంచం తేలికగా ఉండటంతో ఫొటోగ్రాఫర్‌లు అధిక సంఖ్యలో కలర్ ఫొటోలనే చిత్రించేవారు.



ఇదే సాంకేతిక పరిజ్ఞానంతో ఫొటోగ్రాఫర్‌లు దాదాపు 20 ఏళ్ల పాటు ఫొటోగ్రఫీలో మనుగడ సాధించించారు. చాలా మంది ఫొటోగ్రాఫర్‌లకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండేది. వృతి పరమైన కెమెరాలే కాకుండా వ్యక్తిగతంగా వాడుకునే రోల్ కెమెరాలు వంద రూపాయలకు లభించే విధంగా మార్కెట్‌లోకి వచ్చినా ఫొటోగ్రఫీ వ్యవస్థపై దాని ప్రభావం తక్కువేనని చెప్పవచ్చు. ఆ తరువాత ఫొటోగ్రఫీలో డిజిటల్ వ్యవస్థ 2002లో ప్రారంభమై 2005 నాటికి పూర్తి స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా స్థానాన్ని సంపాదించింది.

డిజిటల్‌దే హవా...

డిజిటల్ పొటోగ్రఫీ వచ్చిన తరువాత రోజుకో కొత్త మార్పులు చేసుకుంటున్నాయి. డిఎస్ఎల్ఆర్ (డిజిటల్ సింగిల్ లెన్స్ రోల్) కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాక పని తక్కువై ఖర్చు పెరిగిందనే చెప్పాలి. ఫొటో తయారీ విషయంలో అంతా డిజిటల్ కావడంతో ప్రతీ ఒక్కరి చేతిలో డిజిటల్ ఫొటోగ్రఫీ ఓ ఆటవస్తువయింది.

డ్రోన్ కెమెరాలు..

డ్రోన్ కెమెరాలు ఫొటోగ్రఫీ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. నేలపై నుంచే కాకుండా ఉపరితలం నుంచి చిత్రాలు, వీడియోలు తీసేందుకు డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కెమెరా రూ. 60 వేల నుంచి రెండు లక్షల వరకు ఉంటుంది. ఈ మధ్య వివాహాది శుభకార్యాలయాల్లో ఈ కెమెరాలను అధికంగా వాడుతున్నారు.



ప్రకృతి అందాలకు పట్టం

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్



పిల్లి సతీష్

వృత్తి... ప్రవృత్తి... రెండూ కలగలిసిన ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్ పిల్లి సతీష్. ఓవైపు రెండు దశాబ్దాలుగా ప్రకృతి అందాలను తన కెమెరాలో బంధిస్తూ... మరోవైపు ఇదే వృత్తిలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ప్రక్రియలు, ఫోటోగ్రఫిలో చోటు చేసుకుంటున్న డిజిటల్ మార్పులకనుగుణంగా తాను మెళకువలు నేర్చుకుంటూ పోటీ ప్రపంచంలో మహబూబాబాద్ జిల్లాలోనే తనకు సాటి ఎవరు రారంటూ ముందుకు సాగుతున్నాడు. వివాహాది శుభకార్యాలతో పాటు వివిధ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలు, ప్రెస్ ఫోటోలు తీస్తూ అందరికీ సుపరిచితుడుగా మారిన సతీష్ వృత్తిరీత్యా ఫోటోలు తీస్తూనే ప్రవృత్తి రీత్యా తనకున్నప్రకృతి అందాలను బంధించే ప్రత్యేకతలతో ఎప్పుడూ చేతిలో కెమెరాతో తిరుగుతూ చిక్కిన అందాలను చక్కగా బంధిస్తున్నాడు.

సతీష్ అందుకున్న అవార్డులు...

సతీష్ రెండు దశాబ్ధాల ప్రకృతి అందాల చిత్రీకరణలో అనేక అవార్డులు, హానర్‌లు అందుకున్నారు. గతేడాది (2016) హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటో వర్క్‌షాప్‌లో పిల్లి సతీష్ తీసిన పలు గ్రామీణ చిత్రాలకు అంతర్జాతీయ సిగ్మా ఆర్ట్ ఫోటోగ్రఫీ హానర్ లభించింది. 2011లో పాపికొండల్లో నిర్వహించిన జాతీయస్థాయి ఫోటో వర్క్‌షాప్‌లో దింసా నృత్యం ఫోటోకు మూడో స్థానం లభించింది. 2012 లో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన 'ఆల్ ఇండియా ఫోటోగ్రఫీ ఫస్ట్ డిజిటల్ కాంటెస్ట్-2012'కు ఐదు ఫోటోల ఎంట్రీ లభించింది. అందులో 'మేడారంలో తప్పి పోకుండా చిన్నోడి చేతిలో జాతీయ జెండా' ప్రౌడాఫ్ ఇండియా ఫోటోకు మెరిట్ లభించింది. అదే సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎక్సోస్ జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో జాతీయ పురస్కారం లభించింది. 2013లో నిజామాబాద్‌లో జరిగిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన కాంపిటేషన్‌లో తృతీయ బహుమతి లభించింది. మేడారంలో తీసిన భిక్షకుడి చిత్రానికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.

సతీష్ తీసిన ఓ ఫొటో



నగరంలో 8 దశాబ్దాల చరిత్ర

వరంగల్ కల్చరల్

వరంగల్ జిల్లా విషయానికొస్తే సుమారు 1940 నుంచి నగరంలో ఫొటో అందుబాటులోకి వచ్చింది. ఆ రోజుల్లో వరంగల్ నగరం నుంచి ఔట్‌డోర్ ఫొటోగ్రాఫర్‌లుగా వేళ్లమీద లెక్కపెట్టేంత మంది మాత్రమే ఉండేవారు. వారిలో శంకరయ్య, ఇర్ఫాన్, బీఎన్ వర్మ, రాంసింగ్, దుర్గాసింగ్(మోహన్‌స్టూడియో), వరదరాజులు నాయుడు, కోదాటి లక్ష్మణ్, బిట్ల నారాయణ(రవివర్మ), హరి బ్రదర్స్, జాఫర్ (నీల్‌కమల్), జయప్రకాష్(ప్రకాష్ స్టూడియో) తదితరులు మాత్రమే ఫొటోగ్రాఫర్‌గా నగరంలో ప్రముఖంగా చలామణిగా అయ్యేవారు. 1970 తర్వాత ఆనాటి ప్లేట్ ఫొటోగ్రఫి మొదలు ఆధునిక డిజిటల్ టెక్నాలజీ ఫొటోగ్రఫి వరకు చోటు చేసుకున్న అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇప్పటి వరకు నగరంలో అతి కొన్ని స్టూడియోలు మాత్రమే నిలదొక్కుకోవడం గమనార్హం.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి...

- రెడిన్ లింగమూర్తి, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత నాలుగు దశాబ్ధాలుగా తమవంతు కృషి చేస్తున్నామని రెడిన్ లింగమూర్తి చెప్పారు. జిల్లాల పునర్ విభజన అనంతరం కూడా ఇప్పటి వరకు 1150 మంది ఫొటోగ్రాఫర్లు తమ అసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతుండడం తమ ఐక్యతకు నిదర్శనమని చెప్పా రు. జిల్లాలోని ఫొటోగ్రాఫర్లందరిని ఒకే తాటిపైకి తీసుకొస్తూ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ యువ ఫొటోగ్రాఫర్లకు శిక్షణా కార్యక్రమాలతో పాటు ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్స్ జయప్రకాష్, పరమేశ్వర్, నరేందర్, తదితరుల సలహాల మేరకు అసోసియేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు.

విరివిగా రక్తదాన శిబిరాలు..

- ఎస్. రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాజీపేట, మరిపెడ, హసన్‌పర్తి, పరకాల, తొర్రూర్, ములుగు, హన్మకొండ కేంద్రాల్లో రెడ్ క్రాస్‌తో కలిసి పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్‌రెడ్డి చెప్పారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేళ ములుగురోడ్‌లోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఫొటో ఆర్ట్ గ్రూప్ షో నిర్వహిస్తామన్నారు. సీనియర్ ఫొటో గ్రాఫర్లను సత్కరిస్తామన్నారు. వరంగల్ ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌లు అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

పోస్టల్ సమ్మె...నిలిచిన 'ఆసరా'..



డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో అరకొర సేవలతో కొనసాగుతున్న కేసముద్రం సబ్ పోస్టాఫీసు

సమ్మెలో 300 మంది ఉద్యోగులు

పోస్టల్ సేవలన్నీ బంద్

ఆందోళనలో లక్ష మంది పింఛనుదారులు

కేసముద్రం : పోస్టల్ శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్(జీడీఎస్) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 నుంచి పోస్టల్ ఉద్యోగులు సమ్మె ప్రారంభించారు. వరంగల్ డివిజన్ పరిధిలోని వివిధ జిల్లాల్లో 304 బ్రాంచి పోస్టాఫీసులు, 45 సబ్ పోస్టాఫీసులు ఉన్నాయి. వీటిలో 304 మంది జీడీఎస్ పరిధిలోని బ్రాంచి పోస్టు మాస్టర్‌లు పనిచేస్తుండగా 272 మంది ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ మేయిల్ క్యారియర్(ఈడీఎంసీ), ఎక్స్‌ట్రా డిపార్ట్‌మెంట్ డెలివరి అసిస్టెంట్లు(ఈడీడీఏ)లు పనిచేస్తున్నారు. 45 సబ్‌పోస్టాఫీసుల్లో ఐదుగురు జీడీఎస్ సిబ్బంది పనిచేస్తున్నారు.

శ్రమదోపిడీకి గురవుతున్న ఈడీ ఉద్యోగులు..

పోస్టాఫీసుల్లో ఏళ్ల తరబడి పనిచేసినా రూ.4వేల నుంచి రూ.6వేల వేతనమే వస్తోందని, శ్రమదోపిడీకి గురవుతున్నామని ఈడీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమల్చందర్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని ఈడీ ఉద్యోగులు జీడీఎస్ ఆధ్వర్యంలో ఈ సమ్మె చేపట్టారు. గ్రామాల్లోని పోస్టాఫీసు నిర్వహణకు ఎలాంటి డబ్బులు రాకపోవడంతో ఈడీ ఉద్యోగులే సొంతఖర్చులతో నెట్టుకొస్తున్నారు. డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల సేవలు మినహా 90 శాతం ఉన్న ఈడీ ఉద్యోగుల పోస్టల్ సేవలు నిలిచిపోయాయి. గ్రామాల్లోని బీపీవోల్లో ఈడీ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం. ప్రజలకు చేరువగా ఉంటూ గ్రామీణ బ్యాంకులుగా పేరున్న పోస్టాఫీసుల్లో పొదుపు(ఎస్బీ), సంచిత పొదుపు(ఆర్డీ) ఖాతాలు, గ్రామీణ తపాల జీవితబీమా(ఆర్పీఎల్ఐ), మనిఆర్డర్లు, ఉత్తరాల బట్వాడా తదితర సేవలన్నీ పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో పోస్టల్ ఖాతాదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమైన ఉత్తరాలు, కవర్లు అందక నష్టపోతున్నారు. నిర్ణీత సమయంలో చెల్లించాల్సిన పొదుపు డబ్బులు సకాలంలో కట్టకపోవడంవల్ల సమ్మె విరమణ అనంతరం ఖాతాదారులు పెనాల్టీతో సహా కట్టాల్సి వస్తుంది.


నిలిచిన ఆసరా పింఛన్ల పంపిణీ...

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా పథకంలో వృద్ధులు, వికలాంగులు, వితంతుల పింఛన్ల పంపిణీ పోస్టల్ ఉద్యోగుల సమ్మె కారణంగా దాదాపు నిలిచిపోయింది. జిల్లాలో 42,283 వృద్ధాప్య, 14,679 వికలాంగ, 39,119 వితంతు, 336 చేనేత, 2807 గీతకార్మిక, 15 బీడీ కార్మిక, 2689 ఒంటరి మహిళల పింఛన్లు వెరసి 1,01,928 పింఛన్లు ఉన్నాయి. జీడీఎస్ పోస్టల్ ఉద్యోగుల్లో 80 శాతం మంది సమ్మెలో ఉండడంతో హెడ్, సబ్ పోస్టాఫీసుల్లో డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నా ఒకటి, రెండు చోట్ల మినహా ఆసరా పింఛన్ల పంపిణీ ఆగిపోయాయి. తాజాగా ఆగస్టు నెల పింఛన్లు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. లబ్ధిదారులు యథావిధిగా తమ పింఛను డబ్బుల కోసం గ్రామాల్లోని పోస్టాఫీసుల వద్దకు వెళ్లి సమ్మె విషయం తెలుసుకుని నిరసన వ్యక్తం చేస్తూ తిరిగి వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి పోస్టల్ ఉద్యోగుల సమస్యను వెంటనే పరిష్కరించి ఆసరా పింఛన్లను, పోస్టల్ సేవలను పునరుద్ధరించాలని లబ్ధిదారులు, ఖాతాదారులు కోరుతున్నారు.

'ఈ-నామ్' ప్రారంభం

ధరలు సాధారణమే

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానాన్ని శుక్రవారం ప్రారంభించారు. గతేడాది క్రితం ఈనామ్‌ను ప్రారంభించి అందులో ఇబ్బందులున్నాయని మూలకుపడేశారు. తాజాగా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో తిరిగి ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారు. తొలిరోజు రైతుల సరుకులకు లాట్‌నెంబర్లు ఉదయం 10 గంటల వరకే కేటాయించారు. 10నుంచి 12.30 గంటల వరకు టెండర్లను ఆన్‌లైన్ ద్వారా ధరలను కోట్ చేశారు. 12.45 గంటలకు టెండర్లను ఓపెన్ చేశారు. రెండు, మూడు తక్కువ నాణ్యతతో బస్తా, అరబస్తా వచ్చిన సరుకులకు మాత్రం టెండర్ కోట్ చేయలేదు. ధాన్యం 1365 బస్తాలు, పసుపు 542, పత్తి 1022ల సరుకులు వచ్చాయి. ఈ-నామ్ లేనప్పుడు ఉన్న ధరలే నూతన విధానంలోను పలుకడం గమనార్హం. అయితే ఒకటి, రెండు రోజుల నిర్వహణ తర్వాత ధరలు అధికంగా వచ్చే అవకాశాలున్నట్లు మార్కెట్ అధికారులు చెబుతున్నారు.



కేసముద్రం మార్కెట్లోని టెండర్‌హాల్‌లో ఈనామ్‌లో ధరలను పరిశీలిస్తున్న వ్యాపారులు

వావ్.. వేయింగ్ ఇంటిగ్రేటెడ్ మిషన్

'ఈ-నామ్'లో నూతన టెక్నాలజీ అమలు

తూకం, తక్‌పట్టీ తయారీ అంతా ఆటోమేటిక్

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా అమలు చేస్తున్న ఎలక్ట్రానిక్-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలో కొత్త టెక్నాలజీ వినియోగిస్తున్నారు. ఆటోమెటిక్‌గా పనిచేసే ఈ అత్యాధునిక టెక్నాలజీ యంత్రంతో అవకతవకలకు చెక్‌పడనుంది. ఇందులో భాగంగా వేయింగ్ ఇంటిగ్రేటెడ్ మిషన్‌ను వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ యంత్రాలు తూకం వేసే దడువాయిల వద్ద ఉంటాయి. ఇప్పటికే మార్కెట్లో వినియోగించే ఎలక్ట్రానిక్ కాంటాల్లో ఇందుకోసం ప్రత్యేక చిప్‌ను ఏర్పాటు చేశారు. ఈ చిప్ ఆధారంగా బ్లూటూత్ ద్వారా వేయింగ్ ఇంటిగ్రేటెడ్ మిషన్‌ను అనుసంధానం చేశారు. మరోవైపు ఇదే యంత్రం మార్కెట్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ వైఫై ద్వారా ఇంటర్‌నెట్‌కు కనెక్టై ఉంటుంది. కాంటాకు, యంత్రానికి ఒక యూజర్ నేమ్‌ను వ్యాపారి కోడ్ ఆధారంగా కేటాయిస్తారు. కాంటాపై బస్తా వేయగానే ఈ యంత్రంలో తూకం ప్రత్యక్షమవుతుంది. చివరి బస్తా అయిపోగానే ఒక బటన్ నొక్కితే మొత్తం తూకం, ధరతో రైతులకు రావాల్సిన నగదు, అందులోంచి దడువాయి, కూలీ చార్జీల మినహాయింపులతో స్లిప్ వస్తుంది. ఈ స్లిప్ ఆధారంగా రైతుకు నగదు చెల్లింపులను వ్యాపారి చేస్తాడు. దీంతో రైతులు మళ్లీ తక్‌పట్టీల కోసం తక్‌పట్టీ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ యంత్రంలో మార్కెటింగ్ శాఖ కేంద్ర సర్వర్‌కు అనుసంధానమైన రియల్‌టైం బేస్డ్ సాఫ్ట్‌వేర్‌ను పొందుపర్చారు. దీంతో ప్రతి అంశం ఎప్పటికప్పుడు నమోదు అవుతూ ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పోతోంది. వ్యాపారి కోడ్ ఆధారంగా ఎంత సరుకు ఖరీదు చేశాడనేది ఖచ్చితంగా నమోదవుతుంది. అయితే ఈ విధానం ఎన్ని రోజులు అమలవుతుందనేది సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



కేసముద్రం మార్కెట్లో వేయింగ్ ఇంటిగ్రేటెడ్ యంత్రాన్ని ఆపరేట్ చేస్తున్న దడువాయి నర్సింహాస్వామి

మహిళలు చైతన్యవంతులవ్వాలి..

ఐటీడీఏ పేదరిక నిర్మూలన సంస్థ ఏపీడీ నూరుద్దీన్

కొత్తగూడ : మారుతున్న సమాజానికి అనుగునంగా ప్రతీ మహిళలో చైతన్యం పెరగాలని ఏటూరునాగారం గిరిజన సమగ్ర అభివృద్ధి సంస్థలోని పేదరిక నిర్మూలన సంస్థ ఏపీడీ నూరుద్దీన్ సూచించారు. ఈమేరకు శుక్రవారం కొత్తగూడ మండలం గాంధీనగరంలోని స్త్రీ శక్తి కార్యాలయంలో జరిగిన మండల మహిళా సమాఖ్య ఎనిమిదవ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను చైతన్య వంతులు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నారని వాటిని సద్వినియయోగం చేసుకోవాలన్నారు. ప్రతీ మహిళా ఆరోగ్యంగా వుండాలని అందుకు గ్రామాలలో వైద్య సిబ్బంది పనిచేసేలా చూసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాలలో నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు బోధించాలని కోరాలన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతీ ఒక్కరు ఇంటికో మరుగుదొడ్డి సొంత ఖర్చులతో నిర్మాణం చేసుకోవాలన్నారు. అనంతరం కొత్తగూడ శ్రీశ్రీ గుంజేడు ముసలమ్మ మండల మహిళా సమాఖ్య వివరాలు, గంగారం శ్రీ గంగమ్మతల్లి మండల సమాఖ్య ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఉమ్మడి సంఘం రెండు లక్షల ఇరవైనాలుగువేల ఐదువందల ముప్పైనాలుగు రూపాయల ఆదాయం నిల్వ వుందన్నారు. గంగారంలో స్త్రీ శక్తి నూతన భవన నిర్మాణానికి సంఘం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. సంఘంలో తీసుకున్న గ్రూపులు పూర్తిగా చెల్లించని సంఘాలు 15వున్నాయని వాటిని మార్చి నెల చివరలోపు చెల్లించాలని కోరారు. సమావేశంలో ఏరియా కో ఆర్డినేటర్ వరలక్ష్మీ, కొత్తగూడ ఎంపీఎం రఘుఉత్తమరెడ్డి, గంగారం ఏపీఎం శ్రీనివాస్, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సాంబయ్య,వీరస్వామి, జనార్ధన్, వెంకటయ్య, శ్రీరాములు, రమేష్ బాబు, సారంగపాణి, శీను పాల్గొన్నారు.

స్కిల్ సెంటర్‌లో ఉద్యోగులకు

నేటి నుంచి 'ఈ-లెర్నింగ్'

జిల్లా వ్యాప్తంగా 267మందికి శిక్షణ



కేసముద్రం : ఉద్యోగుల పని తీరులో నాణ్యతను పెంచుతూ టెక్నాలజీని నేర్పించేందుకు 'ఈ-లెర్నింగ్'లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల్లోని 267 మంది ఉద్యోగులకు నేటి నుంచి శిక్షణను ప్రారంభించనున్నారు. కేసముద్రం ఎస్సీ హాస్టల్‌లో ఏర్పాటు చేసిన ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్(ఈజీఎంఎం), ఇంగ్లీష్ వర్క్ రీడ్‌నెస్ అండ్ కంప్యూటర్స్ (ఈడబ్ల్యూఆర్‌సీ) కేంద్రంలో ఉద్యోగులకు ఈ శిక్షణనివ్వనున్నారు. ప్రస్తుతం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవడం, ఒత్తిడి జయించడం వంటి మానసిక పరమైన 15 అంశాలపై 28 గంటలపాటు ఈ శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. జిల్లాలోని 15 మంది తహసీల్దార్లు, ఐదుగురు డిప్యూటీ తహసీల్దార్లు, 11 మంది ఎంపీడీవోలు, 13 మంది వ్యవసాయాధికారులు, ఏడుగురు వ్యవసాయ విస్తరణాధికారులు, 23 మంది ప్రిన్సిపాళ్లు, 10 మంది సీడీపీవోలు, 118 మంది ప్రధానోపాధ్యాయులను ఈ శిక్షణ కోసం జిల్లా అధికారులు ఎంపిక చేశారు. 45 మంది చొప్పున ఆరు బ్యాచ్‌లుగా విభజించి ఒక్కో బ్యాచ్‌కు ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపోడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్థిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

			25) ఎ	34) బి	43) సి
1) సి	9) డి	17) డి	26) ఎ	35) డి	44) డి
2) ఎ	10) బి	18) ఎ	27) సి	36) ఎ	45) బి
3) ఎ	11) డి	19) బి	28) సి	37) డి	46) ఎ
4) ఎ	12) డి	20) డి	29) డి	38) బి	47) బి
5) డి	13) డి	21) ఎ	30) బి	39) డి	48) ఎ
6) బి	14) డి	22) బి	31) ఎ	40) బి	49) బి
7) సి	15) సి	23) ఎ	32) ఎ	41) సి	50) డి
8) ఎ	16) ఎ	24) సి	33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152

- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984

- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542

- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in



జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▶..........
2. SGNI ▶..........
3. FTLI ▶..........
4. CPYO ▶..........

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▶..........
2. వేశంమాస ▶..........
3. కాగారారం ▶..........
4. వాదేయంల ▶..........


చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని విషయం గురించి మాట్లాడటం అంటే - నీ అవివేకాన్ని బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి



World Photography Day

స్మైల్ ప్లీజ్





ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పూర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?


రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.

టీచర్ : !!!!!!!!!



music editing sound reports voice weather sports announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

Asian GPR Multiplex - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

Asian Cinemas అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

Asian Radhika కాప్రా 10.30,1.25,7.25,10.30

Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

Asian Cine Square - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

Asian Shah Shahenshah ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR Inorbit Mall 10.20,1.30,4.40,7.50,11.00

PVR RK Complex బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR Central Mall ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR Froum Mall 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40

INOX 10.50,12.55,4.00,7.05,10.10

Cinemas Ameerpet 10.10,4.00,7.10,10.20

Cinemas Shameerpet ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis Kukatpally 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - Malkajgiri 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis Attapur 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI Secunderabad ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

Miraj Cinemas 11.30,2.30,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK Multiplex L.B.Nagar 11.00,4.30,7.30,10.00

Asian Cinemas - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

Geetha Asian - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

SF Cinemas Warangal - వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK One Mall ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall Kachiguda కాచిగూడ ఎ/సి - 4.30,10.30

Big Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

Big Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

Asian GPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex Kapra కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SD Cinemas Warangal - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00


కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల




సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్

35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

ఘనంగా సామూహిక కుంకుమార్చన

తొర్రూరు మురళీకృష్ణ మందిరంలో పూజలు చేసిన మహిళలు



తొర్రూరు మురళీకృష్ణ మందిరంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

తొర్రూరు : పట్టణ కేంద్రంలోని శ్రీ మురళీకృష్ణ మందిరంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ భారీ సంఖ్యలో హాజరైన మహిళా భక్తులు కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ, గాజులు, పూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తైధువులు ఒకరికొకరు వాయినాలను ఇచ్చుకున్నారు. మహిళలు సౌభాగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతీ శ్రావణ మాసంలోనూ పూజలు, ఉపవాసాలు పాటిస్తూ వరి శుక్రవారం రోజున పూజల్లో పాల్గొంటే మంచి జరుగుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మందిరంలో పాటలు, సంకీర్తనలు కొనసాగించారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి జమున రమేష్,అన్నపూర్ణ, అనుమాండ్ల అరుణ, వెంకటలక్ష్మి, రఘుపతి, రమేష్, కృపాకర్‌రాజు భారీ సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముసురు

❐ జిల్లాలో ఎడ తెరిపిలేని వర్షం ❐ మహబూబాబాద్‌లో అత్యధికం



మహబూబాబాద్‌లో రోడ్లపై వరదనీరు, కవరు కప్పుకుని బడికి వెళ్తున్న విద్యార్థిని

మహబూబాబాద్‌అగ్రికల్చర్ : ఉత్తర బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు జోరుగా వర్షాలు కురిసాయి. మహబూబాబాద్, గూడూరు, కొత్తగూడ, బయ్యారం, గార్ల, డోర్నకల్, కురవి, కేసముద్రం, మరిపెడలో భారీవర్షాలు కురిసాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 33.8, గూడూరులో 32.4, కొత్తగూడలో 28.4, బయ్యారంలో 27.6, గార్లలో 22.8, డోర్నకల్‌లో 20.4, కురవిలో 17.4, కేసముద్రంలో 15.2, మరిపెడలో 10.2, నెల్లికుదురులో 4.4, మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. దంతాలపల్లి, పెద్దవంగర, గంగారం, చిన్నగూడూరు మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. నర్సింహులపేట, తొర్రూరు మండలంలో అసలే వర్షం పడలేదు. ఇదిలా ఉండగా ఉత్తర బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా మరో నాలుగురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. జిల్లాలోని చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరుతోంది. మహబూబాబాద్ మండలంలోని మూడు చెరువులు, గార్లలోని ఒక చెరువు నిండి అలుగులు పోస్తుండగా తాళ్లపూసపల్లి పెద్ద చెరువు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. మరో ఒకటి, రెండు రోజులు భారీ వర్షాలు కురిస్తే జిల్లాలోని కొన్ని చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తాయి.

మహబూబాబాద్ మండలంలో...

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు చెరువులు నిండి అలుగులు పోస్తున్నాయి. మండలంలోని వీఎస్ లక్ష్మీపురం కొత్తచెరువు, ముడుపుగల్ ఊరచెరువు, అయోధ్య బందం చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లి వరదలు చెరువులోకి రావడంతో చెరువులు అలుగు పోస్తున్నాయి. దీంతో రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేసిన పంటలు సమృద్ధిగా పండుతాయని రైతులు ఆశిస్తున్నారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ సంపత్‌రెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలనే లక్ష్యంతో లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ పనిచేస్తుందని లయన్స్ జిల్లా గవర్నర్ పి. సంపత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మానుకోట జిల్లా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు నిర్వహించే లయన్స్ క్వెస్ట్ శిక్షణ కార్యక్రమానికి లయన్ డిస్ట్రిక్ గవర్నర్ సంపత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక లయన్స్ క్లబ్‌లో జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ పి. సంపత్‌రెడ్డి మాట్లాడుతూ... పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాబోధన చేసే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు లయన్స్ క్లబ్ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విద్యార్థులను ఉత్తమపౌరులుగా తయారుచేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యత, సృజనాత్మకతను వెలికితీసే విధంగా విద్యాబోధన చేయాలని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగిఉండే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా తరగతులు మెరుగైన పలితాలిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఈ శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. లయన్స్‌క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శిక్షణ తరగతులకు హాజరైన ఉపాధ్యాయులకు లయన్‌క్వెస్ట్ ట్రైనర్ పీఎస్.శర్మ శిక్షణ ఇచ్చారు. లయన్ క్వెస్ట్ చైర్మన్ సయ్యద్ ఇక్బాల్ మోహినుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణా తరగతుల్లో లయన్ డాక్టర్ డి.అజిత్‌కుమార్, రీజియన్ చైర్మన్ యాదగిరిరెడ్డి, లయన క్వెస్ట్ మెంబర్ బవిరిశెట్టి నాగేశ్వర్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎ.వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ బి.వీరన్న, కోశాధికారి పి.నాగరాజు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ సంపత్‌రెడ్డి